క్లుప్తంగా

రైతులకు అందుబాటులో ఎరువులు

మొగల్తూరు: సార్వా సాగుకు సంబంధించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ ఇ.అనిల కుమారి తెలిపారు. శనివారం మొగల్తూరు సొసైటీలో ఎరువులకు సంబంధించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో సీతారామ ట్రేడర్స్, కనకదుర్గా ట్రేడర్స్‌కు చెందిన ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కనకదుర్గా ట్రేడర్స్, ,సీతారామ ట్రేడర్సులలో ఎరువులను కొనుగోలు చేసినా లైసెన్స్‌లో చూపకపోవడం, ఆన్‌లైన్ కాకపోవడంతో అనుమతులు వచ్చే వరకు ఎరువుల అమ్మకాలు నిలిపి వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతో శాంతిభద్రతల సమస్యలు

పెనుమంట్ర: ఆర్థిక నేరాలు చేసి, జైలుపాలైన చంద్రబాబునాయుడు కోసమంటూ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలను నేరాలు, ఘోరాలు చేయమని ఉసుగొల్పుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు విఘాతం కల్పించే విధంగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ బహుజన కులాల నాయకుడు చింతపల్లి గురు ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన పాలమూరులో విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు లోకేష్ వ్యక్తిగత స్వార్థంతో టీడీపీ కార్యకర్తలను నేరాలువైపు ఉసుగొల్పుతున్నారని మండిపడ్డారు.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

నరసాపురం రూరల్: మండలంలోని మేముల దీవి గ్రామంలో ఉన్న కాపులకొడపలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తలనీలాలను సమర్పించడం, స్వామివారికి ఏడు వారాల ప్రదక్షిణలు చేయడం, అన్నసమారాధనలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ నేపథ్యంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.

వేడంగిపాలెం సొసైటీకి ఉత్తమ పురస్కారం



పీవీఎల్, బి.శ్రీదేవి చేతులమీదుగా ఉత్తమ పురస్కారం అందుకుంటున్న దృశ్యం

పోడూరు: వేడంగిపాలెం సొసైటీ 2022–23 సంవత్సరంలో రుణాల రికవరీలో 100శాతం వసూలు చేసినందుకుగాను డీసీసీబీ నుంచి ఉత్తమ పురస్కారం లభించింది. ఏలూరులోని డీసీసీబీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మహజనసభలో డీసీసీబీ చైర్మన్ పీవీఎస్ నర్సింహరాజు, సీఈఓ బి శ్రీదేవి చేతులమీదుగా సొసైటీ చైర్‌పర్సన్ పేద్ర జోగేశ్వరిదేవి, సీఈఓ కె.రాధాకృష్ణలు ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి, జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైసీపీ మండల ఇంఛార్జి కలిదిండి గణపతిరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, సొసైటీ డైరెక్టర్లు ఆకుమర్తి సుగుణరావు, గుడాల సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇళ్ల నాగార్జున, పెందుర్తి కుమార్, సొసైటీ చైర్మన్ కొట్టు రాము, దేవస్థానం చైర్మన్ కొట్టు నాని తదితరులు అభినందనలు తెలిపారు.

గ్రామాభివృద్ధికి సమష్టిగా పని చేయాలి



కావలి లక్ష్మీకుమారిని అభినందిస్తున్న నాయకులు

పాలకొల్లు అర్బన్: గ్రామాభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు కోరారు. మండలంలోని ఆగర్తిపాలెం సర్పంచ్‌గా కావలి లక్ష్మీకుమారి ఏకగ్రీవంగా ఎన్నికైన శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభకు మైఖేల్‌రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈవోపీఆర్‌డీ కాటూరి మాణిక్య వైభవతి సర్పంచ్ లక్ష్మీకుమారితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్ కావలి శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్పంచ్‌గా పనిచేస్తున్న తన సోదరుడు నరసింహరావు మరణించడంతో గ్రామ పెద్దలు, యువజనులు అంతా ఏకతాటిపైకి వచ్చిన నరసింహరావు భార్య లక్ష్మీకుమారి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, గ్రామ ఉపసర్పంచ్ గూడూరి శేషవేణి, పంచాయతీ కార్యదర్శి కె బులిరాజు, వీఆర్వో పాలంకి సావిత్రి, గ్రామ పెద్దలు కావలి వెంకటేశ్వరరావు, ఉంగరాల నరసింహరావు, బుడితి బెనర్జీ, డి జోసఫ్‌రాజు, వార్డు సభ్యులు కాటూరి సువర్ణరాజు, అయినపర్తి రాహుల్, ఎం జోసఫ్ హిట్లర్, మేరీ స్వర్ణలత పాల్గొన్నారు.

రంచన్‌గా పింఛన్

- రెండో విడత కొత్త పింఛన్ల మంజూరు
- ఆనందం వ్యక్తం చేస్తున్న వృద్ధులు

పెనుగొండ: వృద్ధాప్యంతో పాటు ఆర్థిక భారంతో బాధపడే అవ్వాతాతలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారు. గతంలో కొత్త పింఛను రావాలంటే ఏళ్లతరబడి ఎదరు చూడాల్సిన పరిస్థితి ఉండేది. అంతే కాకుండా పింఛన్ తీసుకోవడానికి కూడా జన్మభూమి కమిటీ సభ్యుల ఇంటి వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు కాసి నానా అవస్థలు పడాల్సి వచ్చేది. సీఎం జగన్ పాలన చేపట్టగానే మొదటి సంతకం అవ్వాతాతలకు అండగా నిలుస్తూ పింఛన్ పెంచడంతో పాటు, 1వ తేదీ వేకువ జామునే లబ్ధిదారుడి చెంతకు చేరే విధంగా వలంటీర్లతో పంపిణీ చేస్తూ అవ్వాతాతలకు అండగా నిలుస్తున్నారు. దీంతో అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారుడుకు కుల,మత, పార్టీలకు అతీతంగా ఎంపిక చేయడంతో పాటు వారికి పింఛను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే ప్రతి ఆరు నెలలకు ఓసారి లబ్ధిదారులను గుర్తించి ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నారు. తాజాగా గ్రామాల్లో కొత్తగా మంజూరైన పింఛన్లు అందిస్తుండడంతో అవ్వాతాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్ల మంజూరు ఇలా

ఆచంట నియోజకవర్గంలో రెండు విడతలుగా కొత్తగా 1365 పింఛన్లు మంజూరు చేసి వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం తొణికిసలాడుతుంది. ఆచంట నియోజకవర్గంలో కొత్తగా ఆచంట మండలంలో 466, పెనుగొండ మండలంలో 511, పెనుమంట్ర మండలంలో 188, పోడూరు మండలంలో 200 పింఛన్లు మంజూరు చేశారు. దీంతో పాటు మరింత మందికి అందించడానికి పరిశీలన చేస్తున్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ నష్టపోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో మరిన్ని పింఛను దరఖాస్తులను పరిశీలిస్తుండడంతో రానున్న రోజుల్లో మరిన్ని పింఛన్లు మంజూరు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు.



ఇలపర్రులో రెండవ విడతగా కొత్తగా విడుదలైన పింఛన్‌లను పంపిణీ చేస్తున్న మండల ఛాంబర్ అధ్యక్షుడు దండు పద్మావతి (ఫైల్)

నేరుగా ఇంటికే అందిస్తున్నారు



పింఛను నేరుగా ఇంటికే అందిస్తున్నారు. వలంటీరు నేరుగా అర్హతను గుర్తించి పింఛను మంజూరయ్యే విధంగా సహకరించారు. ఎలాంటి పైరవీలు చేయాల్సిన అవసరం లేకుండా పింఛన్ మంజూరైంది.

నెక్కంటి రామ శేఖర్
లబ్ధిదారుడు, కొడమంచిలి

అవ్వా తాతలకు అండగా



పింఛన్ కోసం పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా అవ్వా తాతలకు అండగా నిలిచేందుకు చేసిన ఏర్పాటు అభినందనీయం. గతంలో పింఛను ఎపుడు వస్తుందా? అని ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ పంచాయతీ వద్ద పడిగాపులు పడుతూ ఉండేవారు. నేడు ఆ పరిస్థితులు లేవు.

– నామాల విష్ణుమూర్తి, లబ్ధిదారుడు, కొడమంచిలి

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

పెనుమంట్ర: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని పెనుమంట్ర ఎంపీడీఓ పి.పద్మజ అన్నారు. శనివారం పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ప్రక్రియను సంబంధిత సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. అలాగే నెగ్గిపూడి పంచాయతీ కార్యాలయ రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, ఉపసర్పంచ్ సాయిరెడ్డి, వార్డు సభ్యులు గుత్తుల సాల్మన్‌దొర, కొవ్వూరి సీతా వెంకటనాగలక్ష్మి, కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

పాలకొల్లు అర్బన్: రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని లజపతిరాయపేట మాంటిస్సోరీ స్కూల్‌లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు, షీల్డులు అందజేయనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు పెనుమాక రామమోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రావాడ సతీష్, కోశాధికారి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్, సభ్యులు చందక రాము, ఎంఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత గ్రామాలు ఆరోగ్యానికి చిహ్నాలు



మేడపాడులో చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: చెత్త రహిత గ్రామాలు ఆరోగ్యానికి చిహ్నాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. మండలంలోని మేడపాడు గ్రామంలో కుటుంబానికి రెండు డస్ట్‌బిన్‌లను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో వచ్చిన తడి, పొడి చెత్తలను వేర్వేరుగా రెండు డస్ట్‌బిన్‌లో వేసి చెత్త రిక్షా ఇంటికి వచ్చినపుడు వాటిలో వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గంటా శాంతకుమారి, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు ఉప సర్పంచ్ ముద్దల శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ నాయకులు గంధం సత్యకీర్తి, డేగల వెంకటేశ్వరరావు, కుక్కల బాలచంద్రన్, కుసుమే సోని, గాది వరదయ్య, బాలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టాలను అమలు చేయాలి

పాలకొల్లు సెంట్రల్: దివ్యాంగులపై జాలి చూపించడమే కాదని తమకు ఉన్న ప్రత్యేక హక్కులను కలిస్తూ, సామాజిక సమానత్వం సాధన కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని దివ్యాంగ మహాసంఘటన్ జాతీయ అధ్యక్షులు నందూరి రమేష్ తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్లో సిఐ దారావత్తు రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగుల సమస్యలపై పోలీసులు స్పందిస్తున్న తీరు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు, ఎస్సై బాదం శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళం త్రిమూర్తిరావు, గుడిమెట్ల వెంకటరెడ్డి, కందుల సురేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



నరసాపురం రూరల్: గొందిమూలలో విద్యార్థులతో ఉపాధ్యాయురాలు రాజశ్రీ



పాలకొల్లు సెంట్రల్: చాంబర్స్ కళాశాలలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం



పెనుగొండ: లయన్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హెచ్‌ఎం పి రాము అన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. సాంప్రదాయ పండుగల పేరుతో వాతావరణాన్ని కలుషిత చేయకూడదని హెచ్‌ఎం సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె సోమచంద్రశేఖర్ (గణి), రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి అధ్యక్షుడు కుంపట్ల రాంగోపాల్ (రాజా), కార్యదర్శి తెలనాకుల కిషోర్ గుప్త, కోశాధికారి శిరిగినీడి రాంబాబు, వీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: వినాయకచవితి సందర్భంగా భక్తులు నిర్వహించే గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులనే ఉపయోగించాలని పలు సేవా సంస్థలు, కళాశాలలు, ఆధ్యాత్మిక ఆలయాల నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల నిమజ్జనం చేసిన తరువాత ఆ విగ్రహాలు నీటిలో ఎన్నాళ్లెన్నా కరగకపోవడంతో ఆ విగ్రహాలు అలానే ఉండిపోతున్నాయని అన్నారు. అలా కాకుండా పర్యావరణం పరిరక్షించుకోవాలంటే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మట్టి విగ్రహాలనే పూజించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక యడ్లబజారు సెంటర్‌లో ఉన్న శ్రీ పంచముఖ అంజనేయస్వామి ఆలయంలో, స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో, జీవిఎస్‌విఆర్‌ఎం పాఠశాలలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.

కళాబృందం ఆధ్వర్యంలో.....

గణపతి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సంకల్పంతో ఏలూరు ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ఆధ్వర్యంలో కళా బృందం కళాకారులతో అవగాహనా సదస్సులు ఏర్పాటుచేశారు. శనివారం ఈ కళాకారుల బృందం సభ్యులు పట్టణంలో పలు కూడళ్లలో, పాఠశాలల్లో తమ కళాబృందం ద్వారా ప్రజలకు, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి కళాజాత కార్యక్రమం నిర్వహించారు. కళాకారుల బృందం సభ్యుడు ఎ.కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: మండలంలోని గొందిమూల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ విద్యార్థులతో కలిసి శనివారం మట్టి విగ్రహాలను తయారు చేయించారు. అనంతరం మట్టి విగ్రహాలనే పూజించండి అంటూ ప్లకార్డులు చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. అలా చెప్పడమే కాకుండా మట్టి వినాయకుని ప్రతిమలను ఇంటింటికీ తిరిగి అందించారు.

పెనుగొండలో..

పెనుగొండ: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా శనివారం భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. రసాయనిక రంగులు, జిప్సమ్‌ల వాడకంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, వాటి నివారణకు మట్టి ప్రతిమలనే వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆరుముఖం నాగబాబు, కార్యదర్శి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

సర్కారు బడి చదువులపై ఆరా



ఉప్పలూరి వారి మెరకలో విద్యార్థి ఇంటికి వెళ్లి ఆరా తీస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం రాత్రి నియోజకవర్గంలోని ఆకస్మిక పర్యటన చేశారు. నరసాపురం మండలంలోని తూర్పుతాళ్లు, మొగల్తూరు మండలం కెపిపాలెం గ్రామంలోని ఉప్పలూరి వారి మెరక తదితర ప్రాంతాల్లో తిరిగి విద్యార్థుల నివాసాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యా సంబంధిత విషయాలు ప్రశ్నించడంతోపాటు నోట్, వర్క్‌బుక్‌లను సైతం తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు, బోధనా విధానంపై ఆరా తీశారు. ఆయన వెంట ఆర్జెడీ నాగమణి, డీఈఓ రమణ, డీవైఈఓ శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

జగనన్న సర్కార్‌ది ప్రజారంజకమైన పాలన

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించేలా రాష్ట ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజకమైన పాలనను సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం సీతారామపురం సౌత్ గ్రామంలో శనివారం జరిగిన 4వ విడత వైఎస్సార్ కాపు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి చెందిన ఉపకులాలైన కాపు, బలిజ, ఒంటరి, తెలగ లకు చెందిన 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన మహిళలను ఆర్థికంగా ఆదుకునేందుకు అర్హులైన వారందరికీ ఏడాదికి రూ15వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. నరసాపురం నియోజకవర్గం పరిధిలోని నరసాపురం పట్టణం, మొగల్తూరు, నరసాపురం మండలాల పరిధిలోని 6,213 మంది లబ్ధిదారులకు రూ.13.71కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ఎంపీపీ అందే సూర్యవతి, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు ఎస్వీ శివప్రసాద్‌యాదవ్, వి బాబ్జిరాజు, మాజీ జెడ్పీటీసీలు చాగంటి సత్యనారాయణ, అయితం ధనలక్ష్మి, నాయకులు అందే భుజంగరావు, కావలి నాని, పప్పుల రామారావు, చల్లా రావు, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, లేస్‌పార్కు అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సీతారాంపురంసౌత్‌లో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

యలమంచిలి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంబొట్లపాలెం సర్పంచ్ అనిశెట్టి మల్లిక అన్నారు. గ్రామంలో కొత్తగా వచ్చిన పింఛన్లను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు గౌరవంగా బతకాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇళ్ల లక్ష్మి, గంటి సత్యవతి పంచాయతీ కార్యదర్శి కడలి దివ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లిపూడిలో..

పెనుమంట్ర: మల్లిపూడి గ్రామపంచాయితీ పరిధిలో 454 మందికి ప్రతీనెలా జగనన్న ప్రభుత్వం రూ. 12.44 లక్షలు పెన్షన్‌లుగా చెల్లిస్తోందని వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గోపాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో కొత్తగా మంజూరైన 19 మంది పింఛన్ లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గుడిమెట్ల బాలగంగాధర్‌రెడ్డి, దండు రామరాజు, ఎస్సీసెల్ అధ్యక్షుడు నల్లిమిల్లి గోపి, బీసీ సెల్ అధ్యక్షుడు కుడిపూడి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు గుడిమెట్ల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంబొట్లపాలెంలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అనిశెట్టి మల్లిక

అన్ని వర్గాల ప్రయోజనాల కోసం కృషి



నమూనా చెక్ అందిస్తున్న సీఎం జగన్‌తో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో శనివారం కాపునేస్తం నాల్గో విడత సొమ్ములను కాపు మహిళల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసి మహిళలకు సీఎం జగన్ నమూనా చెక్కు అందించే కార్యక్రమంలో తాను పాల్గొన్నట్లు గోపి స్థానిక విలేకరులకు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సీఎం జగన్‌కి కృతజ్ఞతలు

పాలకొల్లు అర్బన్: ప్రపంచ వ్యాప్తంగా ఎంతో విశిష్టత కలిగిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో తనకు అవకాశం కల్పించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం మేకా శేషబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిడదవోలు విచ్చేసిన సీఎం జగన్‌ను శేషబాబు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. పాలక మండలి సభ్యుడిగా భక్తులకు విస్తృత సేవలందిస్తానన్నారు.



సీఎం జగన్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మొగల్తూరు: జగన్నాథపురంలో పౌష్టికాహారాన్ని అందిస్తున్న శివాజి రాజు



పాలకొల్లు అర్బన్: భగ్గేశ్వరంలో మాసోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మొగల్తూరు: పౌష్టికాహారం తీసుకుంటే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైఎస్సార్ సీపీ నాయకుడు తోటకూర శివాజి రాజు అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని జగన్నాథపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరుతూ గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో ఎ.కుమారి, రాధామాధవి, కనకదుర్గ, అలివేలు మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

భగ్గేశ్వరంలో

గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.సత్యవేణి అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా భగ్గేశ్వరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు రక్తహీనత సమస్యలతో బాధపడుతుంటారన్నారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న మెనూ ప్రకారం ఆహారం తీసుకుంటే రక్తహీనత సమస్యలు పూర్తిగా తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం భారతి, అంగన్‌వాడీ టీచర్లు షేక్ సతార్ బీబీ, రాధ, ఎం.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తీరప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



పేరుపాలెం తీరంలో చెత్త, చెదారాలను ఎత్తివేస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

మొగల్తూరు: తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకుని పర్యావరణాన్ని కాపాడుకుందామని భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం శాస్త్రవేత్తలు శివయ్య బొర్రా, సూర్య దత్త సుధాకర్‌లు కోరారు. శనివారం తీర ప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ సాగర్–సురక్షిత సాగర్ కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార సంక్షేమ సమితి, మత్స్యానారాయణ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర ప్రాంతంలోని చెత్త, చెదారాలను ఎత్తివేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. నీటిని, నేలను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ ఆర్‌విఎస్‌వి ప్రసాద్, ఎఫ్‌డీవోలు సిహెచ్ రాంబాబు, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు కొల్లాటి భార్గవి, అంతర్వేది మెరైన్ ఎస్సై పి.సోమశేఖర రెడ్డి, మైలా శ్రీనివాస్, అర్జున్ కుమార్, బొక్కా శ్రీనివాస్ పాల్గొన్నారు.